మన
ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455
ప్రజా ప్రతినిధి
ప్రజా ప్రతినిధి NEWS టీ.వి
తెలుగు దినపత్రిక
ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :245 ఆదివారం జూన్ 28 2026, పేజీలు - 4 వేల : 2/-
epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# రేవంతన్న...

# ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రక్షణ కవచం



మనప్రజాప్రతినిధి// తెలంగాణ: ఈనాటి ముఖ్యమంత్రి గారు నవంబర్ 16 2023రోజున పిసిసి అధ్యక్షుడిగా ఉన్న సందర్భంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరి యొక్క సమస్యల గురించి మరియు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఔట్సోర్సింగ్ ఉద్యోగుల యొక్క ఉద్యోగ భద్రత మరియు సంక్షేమం గురించి వినతిపత్రం అందజేసిన సందర్భంగా మా ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురండి మిమ్మల్ని కాపాడుకుంటామని ఆనాడే మాట ఇచ్చిన మహానుభావుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారుతెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులలో భోగసు ఉద్యోగులు ఉన్నారు అన్న విషయాన్ని గమనించి ఆరుగురు సభ్యులతో మాజీ సిఎస్ శాంతి కుమారి ఆధ్వర్యంలో కమిటీ వేయడం జరిగింది కమిటీ నిజాలను నీగ్గ తేల్చి రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఉద్యోగులందరికీ కోసం ఐ ఎఫ్ ఎం ఎస్ అనే ఒక ఆర్థిక శాఖ ద్వారా నిర్వహించబడే పోర్టల్ ను ఏర్పాటు చేసి ఆ పోర్టల్ లో అసలైన ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వివరాలను ఆధార్ కార్డుతో సహా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వివరాలను పొందుపరిచి ఒక ముందు అడుగు వేసింది దీని ద్వారా ప్రభుత్వం మీద అనేక వేల కోట్ల భారం తగ్గి ప్రభుత్వానికి ఉపశమనం లభించింది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు జీతాలు తీసుకునే ప్రక్రియలో అనేక సమస్యలను సంవత్సరానికి ఒక్కసారి లేదా రెండుసార్లు మాత్రమే జీతాలు తీసుకుని దుస్థితి ఉండడం వలన గౌరవ ముఖ్యమంత్రి గారితో పాటు ఆర్థిక శాఖ మంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి రెవెన్యూ శాఖ మంత్రి బీసీ సంక్షేమ శాఖ



మంత్రి కార్మిక శాఖ మంత్రి ఇలా అన్ని శాఖలకు సంబంధించిన మంత్రులతో సమస్యల మీద పోరాటం చేయడం వలన ఔట్సోర్సింగ్ ఉద్యోగుల యొక్క జీవన ప్రమాణ రేటును ఆర్థిక స్థితిగతులను బేరీజు వేసుకుని శాశ్వత ఉద్యోగులతో పాటుగా నెలలో ఒకటో తారీకు ని జీతాలు ఇచ్చే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేక చొరవ తీసుకొని ఆర్థిక శాఖ ద్వారా ప్రత్యేక సర్కులర్ ను ఇప్పించడం జరిగింది ఈ గొప్ప నిర్ణయం వలన దశాబ్ద కాలం నుంచి ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పడుతున్న కష్టాలకి చరమగీతం పాడుతూ అవుట్సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు జీవన ప్రమాణ రేటు పెంచుకోవడానికి మరియు స్కూల్ ఫీజులు రూమ్ రెంట్లు మొదలకు కుటుంబానికి సంబంధించిన ఖర్చులకు ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న ఉద్యోగులు అందరి యొక్క అస్తిత్వాన్ని కాపాడుకునే విధంగా కుటుంబాన్నీ గౌరవంగా పోషించుకునే విధంగా ఉపయోగకరంగా ఉంటుంది అని హర్షం వ్యక్తం చేస్తున్నాము ఒక ప్రభుత్వ యంత్రాంగం సజావుగా సాగడంలో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా, కొన్నిసార్లు అంతకంటే ఎక్కువగా క్షేత్రస్థాయిలో శ్రమిస్తున్న వారు తాత్కాలిక (కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్) ఉద్యోగులు. విద్యుత్ లైన్‌మెన్లు, మున్సిపల్ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు,ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీలు మరియు వివిధ ప్రభుత్వ శాఖల్లో కంప్యూటర్ ఆపరేటర్లుగా వేలాది మంది ప్రాణాలను పణంగా పెట్టి విధి నిర్వహణ చేస్తున్నారు. ఇప్పటివరకు వీరికి ఎలాంటి సామాజిక భద్రత లేకపోవడం ఒక పెద్ద లోటు. ఈ నేపథ్యంలో, తెలంగాణ ప్రభుత్వం రెగ్యులర్ ఉద్యోగులతో పాటు తాత్కాలిక ఉద్యోగులకు కూడా ఈ ఉచిత బీమా సౌకర్యాన్ని కల్పించాలని నిర్ణయించడం అత్యంత అభినందనీయం. గతానుగత చేదు నిజాలు ఇప్పటివరకు జరిగిన నష్టం గతంలో సరైన బీమా రక్షణ లేకపోవడం వల్ల విధి నిర్వహణలో ఎంతోమంది తాత్కాలిక ఉద్యోగులు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోయారు. ఆర్థిక సంక్షోభం కుటుంబానికి ఆధారమైన వ్యక్తి అకస్మాత్తుగా చనిపోతే, తాత్కాలిక ఉద్యోగుల కుటుంబాలు రోడ్డున పడ్డ సందర్భాలు అనేకం. రెగ్యులర్ ఉద్యోగులకు లభించే ఎక్స్‌గ్రేషియా లేదా కారుణ్య నియామకాలు వీరికి వర్తించకపోవడంతో ఆయా కుటుంబాలు తీవ్ర దారిద్ర్యంలోకి నెట్టబడ్డాయి. కనీస సాయం కరవు ప్రమాదం జరిగినప్పుడు తోటి ఉద్యోగులు చందాలు వసూలు చేసి ఇవ్వడమో, లేదా ప్రభుత్వం ఇచ్చే అరకొర సహాయంపైనే ఆధారపడాల్సి వచ్చేది. ఈ కొత్త స్కీమ్ ఆ అవమానకరమైన, దయనీయమైన పరిస్థితిని పూర్తిగా తుడిచిపెట్టేయనుంది.ఈ స్కీమ్ ద్వారా తాత్కాలిక ఉద్యోగులకు కలిగే లాభాలు ఆర్థిక భరోసా మరియు ఆత్మవిశ్వాసం ఎలాంటి ప్రీమియం చెల్లించకుండానే కోటి రూపాయలకు పైగా బీమా లభించడం వల్ల, క్షేత్రస్థాయిలో ప్రమాదకరమైన పనులు చేసే ఉద్యోగులలో మానసిక ధైర్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి. కుటుంబానికి శాశ్వత రక్షణ ప్రమాదవశాత్తు ఏదైనా అరిష్టం జరిగితే, ఆ కుటుంబం ఆర్థికంగా కుప్పకూలిపోకుండా ఈ బీమా సొమ్ము కొండంత అండగా నిలుస్తుంది. పిల్లల చదువులు, భవిష్యత్తుకు గ్యారెంటీ లభిస్తుంది. సమానత్వ భావన రెగ్యులర్ ఉద్యోగులతో పాటు తమను కూడా ఒకే గాటన కట్టి, సమానమైన గౌరవాన్ని, భద్రతను కల్పించడం వల్ల ప్రభుత్వానికి, తాత్కాలిక ఉద్యోగులకు మధ్య నమ్మకం బలపడుతుంది. ప్రభుత్వం చేపట్టవలసిన చర్యలు జీతాల ఖాతాల అనుసంధానం (Salary Account Integration)ఈ బీమా పథకం బ్యాంకులతో కుదుర్చుకునే ఒప్పందాల (వీశీఖం) పై ఆధారపడి ఉంటుంది. రెగ్యులర్ ఉద్యోగుల జీతాలు ఒకే రకమైన 'శాలరీ అకౌంట్' ద్వారా పడతాయి. అయితే, తాత్కాలిక/ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు తరచూ వేర్వేరు ఏజెన్సీలు లేదా గ్రీన్ చానెల్స్ ద్వారా ఆలస్యంగానో, విడివిడిగానో పంపిణీ అవుతుంటాయి. సూచన తాత్కాలిక ఉద్యోగులందరికీ కూడా రెగ్యులర్ ఉద్యోగుల తరహాలోనే ఒకే నోటిఫైడ్ బ్యాంక్‌లో 'కార్పొరేట్ శాలరీ అకౌంట్' ఓపెన్ చేయించి, దాని ద్వారానే జీతాలు చెల్లించేలా ప్రభుత్వం కఠిన నిబంధనలు పెట్టాలి. అప్పుడే ఈ బీమా వారికి నూటికి నూరు శాతం వర్తిస్తుంది.ప్రమాదాల నివారణకు రక్షణ చర్యలు (Preventive Measures)బీమా అనేది ప్రమాదం జరిగిన తర్వాత ఇచ్చే పరిహారం మాత్రమే. కానీ ప్రాణం కంటే విలువైంది ఏదీ లేదు. బీమా కల్పించడంతో పాటు, ముఖ్యంగా విద్యుత్, మున్సిపల్, మైనింగ్ వంటి ప్రమాదకర రంగాలలో పనిచేసే తాత్కాలిక ఉద్యోగులకు నాణ్యమైన సేఫ్టీ కిట్లు (హెల్మెట్లు, గ్లోవ్స్, జాకెట్లు) మరియు తగిన శిక్షణ తప్పనిసరిగా ఇవ్వాలి. క్లెయిమ్ ప్రక్రియ సరళీకరణ (Simplified Claim Process)సాధారణంగా తాత్కాలిక ఉద్యోగుల కుటుంబాలకు చట్టపరమైన విషయాలపై అవగాహన తక్కువగా ఉంటుంది. ప్రమాదం జరిగినప్పుడు ఇన్సూరెన్స్ కంపెనీలు లేదా బ్యాంకుల చుట్టూ తిరగడం వారికి ఇబ్బందికరం కావచ్చు. ప్రమాదం జరిగిన తక్కువ రోజుల్లోనే బీమా సొమ్ము కుటుంబానికి అందేలా ప్రతి జిల్లా కలెక్టరేట్‌లో లేదా సంబంధిత శాఖలో ఒక "ప్రత్యేక హెల్ప్ డెస్క్" లేదా "నోడల్ ఆఫీసర్" ని నియమించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. సహజ మరణానికి కూడా పరిమితి పెంచాలిప్రమాద మరణానికి రూ. 1.20 కోట్లు ఇస్తున్నట్లే, తాత్కాలిక ఉద్యోగులు అనారోగ్యంతో సహజ మరణం పొందితే ఇచ్చే టర్మ్ ఇన్సూరెన్స్ మొత్తాన్ని (రెగ్యులర్ ఉద్యోగులకు ఇచ్చే విధంగా) వీరికి కూడా తగిన నిష్పత్తిలో వర్తింపజేయాలి.ఏదైనా ఒక రాజ్యం సంక్షేమ రాజ్యంగా విలసిల్లాలంటే సమాజంలో చిట్టచివరి వ్యక్తికి కూడా ఫలాలు అందాలి. ప్రభుత్వ యంత్రాంగంలో చిట్టచివరి వరుసలో ఉన్న తాత్కాలిక ఉద్యోగులకు ఈ ప్రమాద బీమాను వర్తింపజేయడం ద్వారా తెలంగాణ ప్రభుత్వం మానవీయ కోణాన్ని చాటుకుంది. తాత్కాలిక ఉద్యోగులకు కూడా ఈ ఇన్సూరెన్స్ స్కీము వర్తింప చేయడం ఒక సువర్ణ అధ్యాయం తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ



తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ వైస్ ప్రెసిడెంట్
**పొన్నమల్ల యాదగిరి**



తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్
**పుల్లగుర్ల రాజిరెడ్డి**

మన ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజా ప్రతినిధి

తెలుగు దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :245 ఆదివారం జూన్ 28 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

## వరదలపై ముందస్తు సన్నద్ధత

- శాఖలన్నీ అప్రమత్తంగా ఉండాలి
- పుష్కరాలపై ప్రత్యేక దృష్టి
- జిల్లాను సుందరంగా తీర్చిదిద్దాలి
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




2

## ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం



- లబ్ధిదారులకు గృహ ప్రవేశం
- మంత్రుల చేతుల మీదుగా ప్రారంభం
- నూతన వస్త్రాల పంపిణీ

2

## సీతక్కకు కోమటిరెడ్డి ఆహ్వానం



- నివాసానికి వెళ్లిన మంత్రి
- శాలువాతో ఘన సన్మానం
- నల్గొండ పర్యటనకు ఆహ్వానం

హైదరాబాద్, జూన్ 27 (మనప్రజాప్రతినిధి): నల్గొండ జిల్లాలో ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి సీతక్కను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆహ్వానించారు. ఈ మేరకు శనివారం సీతక్క నివాసానికి వెళ్లిన కోమటిరెడ్డి ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పర్యటనకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. ముఖ్యమంత్రి పాల్గొనే శంకుస్థాపన కార్యక్రమానికి తప్పకుండా హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క తన నివాసానికి వచ్చిన కోమటిరెడ్డి వెంకటరెడ్డికి శాలువా కప్పి సత్కరించారు. ఇద్దరు మంత్రులు కొద్దిసేపు రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ ప్రాధాన్య అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఈ సందర్భంగా

2

# మొబైల్‌కు బానిసైతే....

# మనిషి ఒంటరివాడే



- సమయం, సంబంధాలు, ఆరోగ్యాన్ని మింగేస్తున్న స్మార్ట్‌ఫోన్ వినియోగం
- కుటుంబ సభ్యులతో మాటలు తగ్గి... తెరతోనే ఎక్కువ సమయం
- డిజిటల్ సమతుల్యతతోనే ఆరోగ్యకరమైన జీవనం

డెస్క్,జూన్27(మనప్రజాప్రతినిధి): స్మార్ట్‌ఫోన్ నేటి జీవితంలో విడదీయరాని భాగంగా మారింది. సమాచార సేకరణ, విద్య, ఉద్యోగం, వ్యాపారం, వినోదం, బ్యాంకింగ్ సేవలు... ఇలా అనేక అవసరాలకు మొబైల్ ఉపయోగపడుతోంది. అయితే అవసరానికి మించి మొబైల్ వినియోగం వ్యక్తిగత జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సాంకేతికత మనిషిని ప్రపంచానికి దగ్గర చేసినా, కుటుంబ సభ్యులకు మాత్రం దూరం చేస్తోందనే ఆందోళన వ్యక్తమవుతోంది. చాలామంది ఉదయం నిద్రలేవగానే మొబైల్‌ను చేతిలోకి తీసుకుంటున్నారు. సామాజిక మాధ్యమాలు, సందేశాలు, వీడియోలు, ఆటలతో గంటల తరబడి గడుపుతున్నారు. దీంతో చదువు, ఉద్యోగం, కుటుంబ బాధ్యతలు, విశ్రాంతికి కేటాయించాల్సిన

2

# ఏడు రోజులపాటు వర్షాలే

- రాష్ట్రానికి ఆరెంజ్ అలర్ట్
- పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరిక
- హైదరాబాద్‌లో భారీ వర్ష సూచన

హైదరాబాద్, జూన్ 27 (మనప్రజాప్రతినిధి): నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించినప్పటి నుంచి ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో ఎండలు, ఉక్కపోతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ ఊరట కలిగించే వార్త చెప్పింది. రుతుపవనాలు తాజాగా చురుగ్గా కదులుతున్న నేపథ్యంలో రానున్న ఏడు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ముఖ్యంగా ఉత్తర, మధ్య, తూర్పు తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. దీంతో రైతులు, ప్రజల్లో ఆనందం నెలకొంది.వాతావరణ శాఖ తాజా అంచనాల ప్రకారం



శనివారం ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అలాగే హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, కుమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి,

3

## చినుకుల్లోనే ప్రగతి పనులు

- రూ.16.13 కోట్ల శంకుస్థాపనలు
- తండాలకు మెరుగైన రహదారులు
- వంతెనలతో రవాణా సౌకర్యం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం, జూన్ 27 (మనప్రజాప్రతినిధి): వర్షపు చినుకులు కురుస్తున్నా అభివృద్ధి పనులు ఆగవని చాటిచెబుతూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి మండలంలో రూ. 16.13 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని దుబ్బతండా, లాల్‌సింగ్ తండా, జీళ్ళచెరువు గ్రామాల్లో బీటీ రోడ్లు,

2

## వెలిగొండ పూర్తి చేస్తాం చంద్రబాబు

- నిర్వాసితులకు మరిన్ని నిధులు
- ఆగస్టు నుంచి సంజీవని అమలు
- అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

మార్కాపురం, జూన్ 27 (మనప్రజాప్రతినిధి): వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి తానే ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో శంకుస్థాపన చేశానని, ఇప్పుడు దానిని పూర్తిచేసి ప్రజలకు అంకితం చేసే బాధ్యత కూడా తనదేనని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. గత పాలకులు ప్రాజెక్టును పూర్తి చేయకుండా కేవలం ప్రారంభోత్సవంతో సరిపెట్టారని విమర్శిం చారు. మార్కాపురం జిల్లాలోని గిద్దలూరు నియోజకవర్గం కృష్ణంశెట్టి పల్లెలో నిర్వహించిన 'సంజీవని' కార్యక్రమ



2

# మొబైల్‌కు బానిసైతే... మనిషి ఒంటరివాడే

మెదటి పేజీ తరువాయి



సమయం క్రమంగా తగ్గిపోతోంది. అవసరం లేని సమాచార ప్రవాహం కూడా మానసిక ఒత్తిడిని పెంచుతోందని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా పిల్లలు, యువతలో మొబైల్ వినియోగం గణనీయంగా పెరిగింది. ఆన్‌లైన్ ఆటలు, చిన్న వీడియోలు, సామాజిక మాధ్యమాలపై ఎక్కువ సమయం గడపడం వల్ల ఏకాగ్రత తగ్గడం, చదువుపై ఆసక్తి తగ్గడం, నిద్రలేమి వంటి సమస్యలు కనిపిస్తున్నాయి. చిన్న వయసులోనే కంటి సమస్యలు, మెడ నొప్పి, ఊబకాయం వంటి ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. మొబైల్ వినియోగం కుటుంబ సంబంధాలపై కూడా ప్రభావం చూపుతోంది. ఒకే ఇంట్లో ఉన్నా ఒకరితో ఒకరు మాట్లాడుకునే సమయం తగ్గిపోతోంది. భోజన సమయంలో, కుటుంబ సమావేశాల్లో, ప్రయాణాల్లో కూడా చాలామంది మొబైల్‌కే పరిమితమవుతున్నారు. దీనివల్ల ఆప్యాయత, అనుబంధం, పరస్పర అవగాహన తగ్గే ప్రమాదం ఉందని సామాజిక పరిశోధనలు సూచిస్తున్నాయి. ఉద్యోగాల్లో కూడా నిరంతరం మొబైల్ వినియోగం ఒత్తిడిని పెంచుతోంది. కార్యాలయ సమయం ముగిసిన తర్వాత కూడా సందేశాలు, పనికి సంబంధించిన సమాచారంతో విశ్రాంతి లేకుండా పోతోంది. దీంతో వ్యక్తిగత జీవితం, ఉద్యోగ జీవితం మధ్య సమతుల్యత దెబ్బతింటోంది. డిజిటల్ ప్రపంచం ఎంత అవసరమైనదో, దానికి పరిమితులు కూడా అంతే అవసరం. రోజులో కొంత సమయాన్ని మొబైల్‌కు దూరంగా గడపడం, కుటుంబ సభ్యులతో మాట్లాడటం, పుస్తకాలు చదవడం, వ్యాయామం చేయడం, ప్రకృతి మధ్య సమయం గడపడం వంటి అలవాట్లు పెంపొందించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. పిల్లలకు మొబైల్ ఇవ్వడమే కాకుండా దాని వినియోగంపై తల్లిదండ్రులు పర్యవేక్షణ చేయాలి. వయసుకు తగిన సమయ పరిమితులు నిర్ణయించడం, ప్రత్యక్ష ఆటలు, పుస్తక పఠనం, సృజనాత్మక కార్యకలాపాలను ప్రోత్సహించడం ద్వారా డిజిటల్ బానిసత్వాన్ని తగ్గించవచ్చని విద్యావేత్తలు సూచిస్తున్నారు. సాంకేతికత మనిషి జీవితాన్ని సులభతరం చేయడానికే వచ్చింది. కానీ అదే సాంకేతికత మనిషిని కుటుంబానికి, సమాజానికి దూరం చేసే పరిస్థితి ఏర్పడకూడదు. మొబైల్‌ను మన అవసరాలకు ఉపయోగించుకోవాలి తప్ప, దానికి బానిస కాకూడదు. డిజిటల్ సమతుల్యతను పాటించినప్పుడే ఆరోగ్యకరమైన, ఆనందకరమైన, సంబంధాలకు విలువ ఇచ్చే సమాజాన్ని నిర్మించగలం.

# వరదలపై ముందస్తు సన్నద్ధత

మెదటి పేజీ తరువాయి




భద్రాద్రికొత్తగూడెం, జూన్ 27 (మన ప్రజాప్రతినిధి): గోదావరి వరదలను సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు పూర్తిస్థాయిలో ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు, గోదావరి వరదల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేలా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి వరదల సన్నద్ధత సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ వరదల సన్నద్ధతలో భాగంగా జిల్లా, మండల స్థాయిలో అత్యవసర నియంత్రణ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పునరావాస కేంద్రాలు, త్వరిత స్పందన బృందాలు, వైద్య సేవలు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్యుత్ సేవలు, విపత్తు స్పందన బృందాలతో సమన్వయ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. వరదల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు మాట్లాడుతూ వరదల సమయంలో ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు పోలీసు శాఖ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలను మోహరించడంతో పాటు ఇతర శాఖలతో సమన్వయంగా సహాయక చర్యలు చేపడతామని చెప్పారు. ప్రజలు అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వరదలతో పాటు అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పంపింగ్ మోటార్లు, పడవలు, అత్యవసర పరికరాలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచాలని, రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు ముందుగానే కల్పించాలని చెప్పారు. 2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాను పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దాలని మంత్రి పిలుపునిచ్చారు. భద్రాచలంకూనవరం కరకట్ట నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటు సారపాక ఐటీసీ ఈస్ట్ గేట్ వద్ద జాతీయ రహదారి ఎత్తు పెంపుపై త్వరితగతిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వరదల సమయంలో ప్రజలకు నిరంతరం సమాచారం అందిస్తూ అప్రమత్తం చేయాలని కూడా సూచించారు. ఈ సమావేశంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్, మేయర్ మూడ్ గణేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం

మెదటి పేజీ తరువాయి



ఆదిలాబాద్, జూన్ 27 (మన ప్రజాప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన గృహాలను శనివారం రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ప్రారంభించారు. ఆదిలాబాద్ పట్టణంలోని 23వ వార్డు తాటిగూడలో లబ్ధిదారులు డోమటి లావణ్య, వాంఖడే తానుబాయిమాధవ్ దంపతులు నిర్మించుకున్న నూతన గృహాలను మంత్రులు ప్రారంభించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం నిరుపేదలకు సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు వారికి భద్రమైన నివాసం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రులు పేర్కొన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని వివరించారు. గృహ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి మరిన్ని అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు అందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరేలా జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా పనిచేస్తోందని అధికారులు పేర్కొన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకుని కుటుంబాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. గృహ నిర్మాణ ప్రక్రియలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు సొంతింటి కల నెరవేరుతోందని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

# ఏడు రోజులపాటు వర్షాలే

మెదటి పేజీ తరువాయి



యాదాద్రి భువనగిరి తదితర జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని అధికారులు తెలిపారు. వర్షాలతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించారు. ఉరుములు, మెరుపుల సమయంలో చెట్ల కింద నిలబడవద్దని, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలని సూచించారు. రైతులు వ్యవసాయ పనుల్లో అప్రమత్తంగా ఉండాలని, పంటలను రక్షించుకునేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ కూడా సూచనలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా వర్ష సూచనలు ఉన్న నేపథ్యంలో తెలంగాణకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. జులై 2 వరకు పలు ప్రాంతాల్లో వర్షాలు కొనసాగనున్నట్లు అంచనా వేసింది. ఉత్తర, మధ్య, తూర్పు తెలంగాణ జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల అతి భారీ వర్షాలు కూడా నమోదయ్యే అవకాశముందని పేర్కొంది. అయితే దక్షిణ తెలంగాణ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు మాత్రమే కురిసే సూచనలు ఉన్నాయని వెల్లడించింది. రాజధాని హైదరాబాద్‌లో కూడా వాతావరణంలో మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఉదయం నుంచే ఆకాశం మేఘావృతంగా ఉండటంతో నగరవాసులు ఉక్కపోత నుంచి ఉపశమనం పొందారు. మధ్యాహ్నం తర్వాత చిరుజల్లులు ప్రారంభమై, సాయంత్రం తర్వాత వర్షం తీవ్రత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రాత్రి వేళ నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని అంచనా వేశారు. భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, నాలాలు పొంగిపొర్లడం, ప్రధాన రహదారులపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని, ప్రయాణాలు చేసే వారు వాతావరణ పరిస్థితులను తెలుసుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విపత్తు నిర్వహణ, మున్సిపల్, విద్యుత్, వైద్య శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

# సీతక్కకు కోమటిరెడ్డి ఆహ్వానం


మెదటి పేజీ తరువాయి



పరస్పరం ఆప్యాయంగా పలకరించుకున్నారు. మాట్లాడిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క తనకు సొంత సోదరి లాంటివారని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని, నల్గొండలో నిర్వహించే కార్యక్రమం రాష్ట్ర అభివృద్ధిలో కీలక ఘట్టమని అన్నారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరగనున్నాయని తెలిపారు. ఆదివారం నల్గొండలో జరిగే కార్యక్రమంలో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనతో పాటు ప్రభుత్వ పథకాలకు సంబంధించిన కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తోందని పేర్కొన్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సమాచారం. ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరుకానున్నారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

# వెలిగొండ పూర్తి చేస్తాం చంద్రబాబు

మెదటి పేజీ తరువాయి



ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడారు. వెలిగొండ ప్రాజెక్టు మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు జీవనాడిగా మారుతుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ పనులు పూర్తిచేస్తామని భరోసా ఇచ్చారు. ప్రాజెక్టు పూర్తికి ఇంకా రూ. 3,900 కోట్ల విలువైన పనులు మిగిలి ఉన్నాయని చంద్రబాబు వెల్లడించారు. నిర్వాసితుల పునరావాసం కోసం ఇప్పటికే రూ. 300 కోట్లు విడుదల చేశామని, త్వరలోనే మరో రూ. 600 కోట్లు అందజేస్తామని చెప్పారు. మొదటి విడతలో 1.19 లక్షల ఎకరాలకు పరిహారం చెల్లిస్తామని, అనంతరం మిగిలిన ప్రాంతాల రైతులకు కూడా పరిహారం అందజేస్తామని స్పష్టం చేశారు. కొందరు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం రూపొందించిన 'సంజీవని' కార్యక్రమాన్ని ఈ సందర్భంగా ప్రారంభించిన ముఖ్యమంత్రి, ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఇది సమగ్ర డిజిటల్ ఆరోగ్య వ్యవస్థగా పనిచేస్తుందని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆసుపత్రులు, సూపర్ స్పెషాలిటీ సేవల వరకు ఒకే వేదికపై అనుసంధానం చేస్తామని వివరించారు. ప్రతి వ్యక్తికి డిజిటల్ ఆరోగ్య రికార్డు ఉండేలా 'సంజీవని' కార్డులు అందజేస్తామని చెప్పారు. ప్రజల ఆరోగ్యాన్ని ముందుగానే గుర్తించి నివారించే విధానాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని చంద్రబాబు తెలిపారు. మంచి ఆహారపు అలవాట్లు, యోగా, వ్యాయామంతో ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఆరోగ్య సేవలను గ్రామస్థాయికి చేర్చడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తామని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రం భారీ అప్పుల్లో కూరుకుపోయిందని, పాలనా వ్యవస్థ దెబ్బతిన్నదని చంద్రబాబు ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్ర

# ఫ్లాట్ ఆలస్యమైతే.. బిల్డర్ చెల్లించాల్సిందే!

- గృహ కొనుగోలుదారుల హక్కులపై సుప్రీంకోర్టు కీలక తీర్పు
- ఫ్లాట్ స్వీకరించినా నష్టపరిహారం కోరే హక్కు ఉంటుందని స్పష్టీకరణ
- వినియోగదారుల రక్షణ చట్టానికే ప్రాధాన్యం.. ఏడాదిలోగా కేసు పరిష్కరించాలని ఆదేశం



న్యూఢిల్లీ, జూన్ 27 (మనప్రజాప్రతినిధి): దేశవ్యాప్తంగా లక్షలాది మంది గృహ కొనుగోలుదారులకు ఊరటనిచ్చే కీలక తీర్పును సుప్రీంకోర్టు వెలువరించింది. ఫ్లాట్ నిర్మాణం లేదా అప్పగింతలో బిల్డర్ జాప్యం చేస్తే, అనంతరం కొనుగోలుదారు ఫ్లాట్‌ను స్వీకరించినప్పటికీ ఆ ఆలస్యానికి సంబంధించిన నష్టపరిహారం కోరే హక్కు కోల్పోరని స్పష్టంగా తేల్చిచెప్పింది. ఫ్లాట్‌ను స్వాధీనం చేసుకోవడం అంటే బిల్డర్ చేసిన జాప్యాన్ని అంగీకరించినట్లుగా భావించరాదని పేర్కొంది. ఈ తీర్పు రియల్ ఎస్టేట్ రంగంలో వినియోగదారుల హక్కులను మరింత బలోపేతం చేసే నిర్ణయంగా నిలిచింది. జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ వి. మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. 2016లో జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ఇచ్చిన నిర్ణయాన్ని పక్కనపెట్టి, సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసును పునర్విచారణకు స్వీకరించింది. నిర్మాణ జాప్యం వల్ల కొనుగోలుదారుడు అనుభవించిన ఇబ్బందులకు పరిహారం చెల్లించే బాధ్యత బిల్డర్‌పైనే ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేసింది. ఫ్లాట్ అప్పగింత అనంతరం కూడా ఆ హక్కు కొనసాగుతుందని, వినియోగదారులు తమ చట్టబద్ధమైన హక్కులను కోల్పోరని పేర్కొంది. ఈ తీర్పు ఢిల్లీకి చెందిన టీకేఏ పద్మనాభన్ దాఖలు చేసిన కేసు విచారణ సందర్భంగా వెలువడింది. ఆయన 2005లో అభియాన్ కోఆపరేటివ్ గ్రూప్ హౌసింగ్ సొసైటీపై ఫ్లాట్ అప్పగింతలో తీవ్ర జాప్యం జరిగిందని ఆరోపిస్తూ వినియోగదారుల ఫోరంను ఆశ్రయించారు. అయితే ఒప్పందంలో ఉన్న మధ్యవర్తిత్వ నిబంధనను ఆధారంగా తీసుకుని కింది కోర్టులు కేసును ఆర్బిట్రేషన్‌కు పంపించాయి. దీనిని సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించగా, అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఒప్పందంలో మధ్యవర్తిత్వ నిబంధన ఉందనే కారణంతో వినియోగదారుల ఫోరంను ఆశ్రయించే హక్కును నిరాకరించలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వినియోగదారుల రక్షణ చట్టం1986 ప్రత్యేక చట్టమని, ఇది ప్రజలకు అదనపు న్యాయరక్షణ కల్పిస్తుందని పేర్కొంది. ప్రైవేటు ఒప్పందాలు లేదా మధ్యవర్తిత్వ నిబంధనలు వినియోగదారుల చట్టబద్ధ హక్కులను హరించలేవని ధర్మాసనం తేల్చిచెప్పింది. ఈ వ్యాఖ్యలు భవిష్యత్తులో ఇలాంటి కేసులకు మార్గదర్శకంగా నిలవనున్నాయి. ఈ కేసును తిరిగి ద్వారక జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార ఫోరంకు పంపించిన సుప్రీంకోర్టు, విచారణను ఏడాది లోపే పూర్తి చేయాలని ఆదేశించింది. కేసు విచారణలో నిర్మాణ జాప్యం వల్ల కొనుగోలుదారుడు ఎదుర్కొన్న ఆర్థిక, మానసిక నష్టాలను కూడా పరిగణనలోకి తీసుకుని చట్టప్రకారం తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించింది. దీంతో బాధితులకు వేగంగా న్యాయం అందే అవకాశాలు మరింత పెరిగాయి. సుప్రీంకోర్టు తాజా తీర్పు దేశవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంపై ప్రభావం చూపనుంది. నిర్మాణ సంస్థలు నిర్ణీత గడువులో ప్రాజెక్టులను పూర్తి చేయాల్సిన బాధ్యతను ఇది మరింత స్పష్టం చేసింది. ఇకపై ఫ్లాట్ ఆలస్యంగా అప్పగించినా, కొనుగోలుదారులు దానిని స్వీకరించారని చెప్పి బిల్డర్లు బాధ్యత నుంచి తప్పించుకోలేరు. జాప్యం వల్ల కలిగిన నష్టానికి పరిహారం చెల్లించాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పు గృహ కొనుగోలుదారుల హక్కులకు బలమైన భరోసాగా

# చినుకుల్లోనే ప్రగతి పనులు

తరువాయి భాగం



వంతెనల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. వర్షం పడుతున్నా ప్రజల కోసం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగవని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వర్షాకాలంలో తండాలు, గ్రామాల ప్రజలు బురద రోడ్లు, వాగుల ఉద్ధృతి కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజలు బాహ్య ప్రపంచంతో సంబంధాలు కోల్పోకుండా ఉండేందుకు రహదారులు, వంతెనల నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత రవాణా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. పర్యటనలో భాగంగా దుబ్బతండా గ్రామంలో జడ్పీ రోడ్డుగైగోల్లపల్లి నుంచి దుబ్బతండా వరకు రూ. 2.10 కోట్లతో, జడ్పీ రోడ్డు నుంచి కొత్తూరుఎర్రగడ్డ తండా మీదుగా దుబ్బతండా వరకు రూ. 4.50 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్లకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ రహదారులు పూర్తయితే తండాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు. అలాగే లాల్‌సింగ్ తండా నుంచి నేరేడువాయి వరకు రూ. 2.03 కోట్లతో నిర్మించనున్న బీటీ రహదారి పనులకు, జీళ్ళచెరువు గ్రామంలో కొండాపురంమోటాపురం ప్రధాన రహదారిపై రూ. 7.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న రెండు వంతెనల పనులకు శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే వర్షాకాలంలో రాకపోకలకు ఎదురయ్యే ఇబ్బందులు గణనీయంగా తగ్గుతాయని అధికారులు తెలిపారు. నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రజాధనంతో చేపట్టే ప్రతి పనిలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధితో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మంత్రి పర్యటనలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీసు కమిషనర్ సునీల్ దత్, వివిధ శాఖల జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

# డ్రగ్స్ ఆరోపణలతో తమిళనాడు మంత్రి చుట్టూ వివాదం

- ఐపీఎల్ పాత వీడియో వైరల్‌తో రాజకీయ దుమారం
- డ్రగ్స్ కాదని.. కుమార్తె కోసం మాత్రను పొడి చేశానన్న మంత్రి
- రాజీనామా డిమాండ్లు.. ఆరోపణలకు ఆధారాలు లేవన్న వివరణ



చెన్నై, జూన్ 27 (మనప్రజాప్రతినిధి): తమిళనాడులో అధికార టీవీకే ప్రభుత్వంలోని మానవ వనరుల శాఖ మంత్రి డీ శరత్‌కుమార్‌కు సంబంధించిన పాత వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో రాజకీయంగా తీవ్ర చర్చ మొదలైంది. ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా స్టేడియంలో చిత్రీకరించిన ఆ వీడియోలో మంత్రి ఒక మొబైల్ ఫోన్ స్క్రీన్‌పై తెల్లటి పొడి వంటి పదార్థాన్ని ఏటీఎం కార్డు, రూ. 500 నోటు సహాయంతో సరిచేస్తున్నట్లు కనిపించడం వివాదానికి దారితీసింది. ఈ దృశ్యాలను ఆధారంగా చేసుకుని ఆయన డ్రగ్స్ వినియోగించారంటూ సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం సాగింది. ఈ వ్యవహారం కొద్ది గంటల్లోనే రాజకీయ వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. వీడియో వైరల్ కావడంతో ప్రతిపక్ష నాయకులు, పలువురు సామాజిక కార్యకర్తలు మంత్రి వెంటనే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనపై ప్రచారం చేస్తూనే, మంత్రిపై ఇలాంటి ఆరోపణలు రావడం తీవ్రంగా పరిగణించాల్సిన విషయమని వారు వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి విజయ్ ఇటీవల నిర్వహించిన డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమంలో ప్రజలు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, యువత క్రీడలను అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈ వివాదం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. అదే కార్యక్రమంలో మంత్రి శరత్‌కుమార్ కూడా పాల్గొనడం చర్చకు మరో కారణమైంది. ఈ ఆరోపణలపై మంత్రి శరత్‌కుమార్ వెంటనే స్పందించారు. తన భార్య, కుమార్తెతో కలిసి వీడియో ప్రకటన విడుదల చేసి సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని పూర్తిగా ఖండించారు. వైరల్ అవుతున్న వీడియో రెండేళ్ల క్రితం తీసినదేనని, అందులో కనిపిస్తున్నది ఎలాంటి మాదకద్రవ్యం కాదని స్పష్టం చేశారు. వాస్తవాలను వక్రీకరించి తన ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు. ప్రజలు నిరాధార ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. వీడియోలో కనిపిస్తున్న తెల్లటి పొడి గురించి కూడా మంత్రి వివరణ ఇచ్చారు. తన చిన్న కుమార్తెకు మందు ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చిందని, అయితే ఆమె మాత్రను నేరుగా మింగలేకపోవడంతో దానిని పొడి చేసి నీటిలో కలిపి ఇవ్వాలని తన భార్య కోరిందన్నారు. అదే సమయంలో స్టేడియంలో ఆ మాత్రను పొడి చేశానని తెలిపారు. వీడియోలో కనిపిస్తున్నది అదే ఘటన మాత్రమేనని, దానిని డ్రగ్స్‌తో ముడిపెట్టడం పూర్తిగా అవాస్తవమని పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగిన సాధారణ విషయాన్ని ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని ఆయన విమర్శించారు. స్టేడియంలో వేలాది మంది ప్రేక్షకులు, భద్రతా సిబ్బంది, పోలీసులు, కెమెరాల పర్యవేక్షణ మధ్య తాను డ్రగ్స్ వినియోగించడం అసాధ్యమని మంత్రి అన్నారు. అలాంటి పరిస్థితుల్లో ఎవరు కూడా బహిరంగంగా చట్టవిరుద్ధమైన పని చేయరని పేర్కొన్నారు. ఆధారాలు లేకుండా ఒక వీడియోను చూసి ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని వ్యాఖ్యానించారు. నిజానిజాలు తెలుసుకోకుండా సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని నమ్మడం వల్ల వ్యక్తుల ప్రతిష్ఠ దెబ్బతింటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ వివాదం తమిళనాడు రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. అయితే ఇప్పటివరకు మంత్రి డ్రగ్స్ వినియోగించారనే ఆరోపణలకు సంబంధించి అధికారికంగా ఎలాంటి దర్యాప్తు ప్రారంభమైనట్లు లేదా కేసు నమోదైనట్లు సమాచారం లేదు. వైరల్ వీడియో, మంత్రి ఇచ్చిన వివరణ, ప్రతిపక్షాల విమర్శలతో ఈ అంశం రాజకీయంగా మరింత వేడెక్కుతోంది. భవిష్యత్తులో ఈ వ్యవహారంపై ప్రభుత్వం లేదా దర్యాప్తు సంస్థలు ఏ విధంగా స్పందిస్తాయన్నది ఆసక్తికరంగా మారింది.

# భద్రాచలం ఆలయ పునరుద్ధరణ ప్రారంభం

- శాస్త్రోక్తంగా పనులు చేపట్టాలి
- భక్తులకు ఇబ్బందులు ఉండొద్దు
- 2027 పుష్కరాలే లక్ష్యం





భద్రాచలం,జూన్ 27(మనప్రజాప్రతినిధి): దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఆలయ పునరుద్ధరణ పనులు శనివారం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. భద్రాచలం శాసనసభ్యుడు తెల్లం వెంకట్రావుతో కలిసి జిల్లా కలెక్టర్ అంకిత్ ఈ పనులకు శ్రీకారం చుట్టారు. ఆలయ పునరుద్ధరణ పనులు ఆగమశాస్త్ర సంప్రదాయాలకు అనుగుణంగా, ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా నిర్వహించాలని అధికారులు, సంబంధిత శాఖలకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆలయంలో చేపట్టే ప్రతి నిర్మాణ దశను వేద పండితుల సూచనల మేరకు శాస్త్రోక్తంగా నిర్వహించాలని సూచించారు. పునరుద్ధరణ పనుల సమయంలో ఆలయ ఆధ్యాత్మికతకు ఎలాంటి విఘాతం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. నిర్మాణ పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పునరుద్ధరణ పనుల కారణంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. స్వామివారి దర్శనం, నిత్యపూజలు, అర్చనలు యథావిధిగా కొనసాగేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. క్యూ లైన్లు, తాగునీటి సౌకర్యం, పరిశుభ్రత, పార్కింగ్, భద్రత వంటి అంశాల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రూ. 540 కోట్ల వ్యయంతో భద్రాచలాన్ని సమగ్ర టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తోందని తెలిపారు. తొలి విడత నిధులతో ఆలయ పునరుద్ధరణ పనులను ప్రారంభించినట్లు చెప్పారు. 2027 గోదావరి పుష్కరాల నాటికి అన్ని అభివృద్ధి పనులు పూర్తిచేసి భక్తులకు అత్యాధునిక సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. భద్రాచలం ఆలయాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేసే దిశగా రహదారులు, మౌలిక సదుపాయాలు, యాత్రికుల వసతి గృహాలు, పార్కింగ్, తాగునీరు, పారిశుద్ధ్య సౌకర్యాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పుష్కరాల నాటికి లక్షలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, దేవస్థానం కార్యనిర్వహణాధికారి దామోదరరావు, నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, గ్రామపంచాయతీ ప్రతినిధులు, వేద పండితులు, దేవస్థానం అధికారులు, ఇంజినీరింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఆలయ పునరుద్ధరణ పనులు ప్రారంభం కావడంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆదర్శ పాఠశాలలో స్పాట్ అడ్మిషన్



మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట 27,:చేగుంట మండల కేంద్రము లోని తెలంగాణ మోడల్ పాఠశాలలో 10వ తరగతి లో మిగిలిన సీట్లు భర్తీకై (సోమవారం29 మంగళవారం,30)రోజున న ఆసక్తి గల విద్యార్థులు పాఠశాలలో దరఖాస్తు లు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ తెలియజేశారు, దరఖాస్తు చేసుకున్న విద్యార్థలకు బుధవారం 1, రోజునా పరీక్ష ద్వారా ఎన్నుకోవడం జరుగుతుంది అని అన్నారు,అదే విధంగా ఇంటర్మీడియట్ లో చేరేందుకు ఆసక్తిగల విద్యార్థులు కూడా పైన తెలపిన రోజులలో దరఖాస్తు చేసుకోవాలని, పాఠశాలలో గ్రూప్ లో ఖాలల వివరాలు తెలియజేస్తూ,ఎంపీసీ - 26, సిఇసి -1 , ఏసిఇ - 27, సీట్లు మిగిలి ఉన్నాయని అన్నారు.

# పిడుగు పడి వ్యక్తి మృతి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చిన్న శంకరంపేట్ /చేగుంట జూన్ 27:చిన్నశంకరంపేట మండలం దరిపల్లి శివారులో, శనివారం మధ్యాహ్నం పిడుగు పడి వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.స్థానికుల వివరాల ప్రకారం.. వెల్లుర్తి గ్రామానికి చెందిన పనిగంటి మైసయ్యా (42)వ్యవసాయ బోరు వద్ద బోరు మరమ్మతులు చేస్తుండగా, అకాల వర్షం పడడంతో చెట్టు కింద తలదాచుకున్నాడు. అదే సమయంలో పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.

# జిల్లా విద్యాశాఖాధికారి మౌనం వీడాలి



చివ్వెంల : (మనప్రజాప్రతినిధి దినపత్రిక )జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలన్న విద్యార్థి సంఘాల నేతలపై తప్పుడు కేసులు పెట్టిన విషయంలో జిల్లా విద్యాశాఖ అధికారి మౌనం విడాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు శనివారం నాడు సూర్యాపేట జిల్లా చివ్వెంల మండల కేంద్రంలో మండల సిపిఐ పార్టీ కార్యదర్శి ఖమ్మంపాటి రాము బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్యతో కలసి పాత్రికేయులతో మాట్లాడుతూ.... విద్యాసంస్థల్లో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలని నర్సరీ ఎల్కేజీ పిల్లలకు కూడా 50 వేల రూపాయలపైనే ఫీజు ఉండడం ఆశ్చర్యానికి గురి చేసిందని జిల్లా విద్యాశాఖ అధికారి తనిఖీలు చేయకపోవడం వల్ల విద్యాసంస్థలు ఇష్టానుసారంగా వ్యవహా రిస్తున్నాయని రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం కూడా కొంత కారణం అని తప్పులు చేస్తున్న విద్యాసంస్థల వారికి జిల్లా శాఖ అధికారి అండగా ఉండడం మరోపక్క పోలీసులు కూడా వారికి అండగా ఉండడం వల్ల బాధ్యత కలిగిన విద్యార్థి సంఘాల నాయకులపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందుల పాలు చేస్తున్నారని తప్పు చేస్తే ప్రశ్నించడం తప్పా అని ఆయన ప్రశ్నించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఇప్పటివరకు ఎన్ని స్కూళ్లను తనిఖీ చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని, అధిక ఫీజులు వసూలు చేస్తున్న స్కూళ్లపై ఏమి చర్యలు తీసుకున్నారని, ఎన్ని స్కూళ్లలు సీజ్ చేశారని వారిపై చట్టపరంగా ఎలాంటి చర్యలు చేపట్టారని విద్యార్థుల తల్లిదండ్రులను ఎన్ని రకాలుగా దోచుకోవాలో అన్ని రకాలుగా దోచుకుంటున్నారని స్కూలు పుస్తకాలు బ్యాగులు , బ్యాడ్జీలు, టై,బెల్టు పేరుతో విచ్చలవిడిగా డబ్బులు వసూలు చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థుల కు ఇవ్వాల్సిన టిసిలు మెమోలు ఇవ్వకుండా వారిని మానసికంగా వేధిస్తున్నారని ఒకపక్క ప్రభుత్వం... మరోపక్క స్కూలు –కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను వారి తల్లిదండ్రులను తీవ్ర మనోవేదనకు గురి చేస్తుంటే ప్రశ్నించిన విద్యార్థి సంఘాల నాయకుల పైన తప్పుడు కేసులు నమోదు చేస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తూ మా పోరాటాన్ని సమస్య పరిష్కారం అయ్యేంత వరకు కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు

# చాకలి ఎస్సీ సాధన సమితి కరపత్రం ఆవిష్కరణ

## 'చలో హైదరాబాద్'ను జయప్రదం చేయండి



మనప్రజాప్రతినిధి// రాజన్నసిరిసిల్ల :జూన్ ,27చాకలి ఎస్సీ సాధన సమితి తొమ్మిదవ వార్షికోత్సవ మహాసభల సందర్భంగా నిర్వహించ తలపెట్టిన 'చలో హైదరాబాద్' కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రిక (కరపత్రాన్ని) శనివారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ మహాసభలను చాకలి కులబాంధవులంతా హాజరై విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు కొత్తకొండ శ్రీలక్ష్మి, ప్రధాన కార్యదర్శులు కంచర్ల పరుషారాములు, వెంకటప్ప ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సమితి జిల్లా అధ్యక్షుడు పెద్దూర్ కిష్టయ్య నేతృత్వంలో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పలువురు సంఘ నాయకులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో:కాసర్ల వెంకటేశంపెద్దూరు బాలయ్యమారుపాక భాస్కర్మారుపాక కిషన్రమేష్దొమ్మాటి దేవయ్యకోనరావుపేట చంద్రయ్యరవి తదితరులు ఉన్నారు. తమ హక్కుల సాధన కోసం, వార్షికోత్సవ మహాసభల ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.

# డీ-అడిక్షన్ కేంద్రాలకు క్యారామ్ బోర్డు పంపిణీ చేసిన టౌన్ ఏసీపీ




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:టౌన్ ఏసిపి కార్యాలయం ఖమ్మంగంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసైన వారికి కౌన్సెలింగ్తో పాటు ఇండోర్ క్రీడలు ఎంతో అవసరమని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ లో వున్న డీ-అడిక్షన్/ పునరావాస కేంద్రంలో కౌన్సిలింగ్ పొందుతున్న బాధితులకు మానసిక ఉల్లాసం కోసం ప్రభుత్వం అందజేసిన క్యారమ్ బోర్డును పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు టౌన్ ఏసీపీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. మాదక ద్రవ్యాల నియంత్రణ, బాధితుల పునరావాసం కోసం రాష్ట్ర ప్రభుత్వం డీ-అడిక్షన్ కేంద్రాలకు క్యారమ్ బోర్డులు, ఇండోర్ గేమ్స్ను పంపిణీ చేస్తున్నాయని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో సిసిఆర్బీ ఏసీపీ సాంబరాజు,ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, వైద్యులు, కౌన్సిలింగ్ బృందం పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నేత మృతి అంత్యక్రియల్లో పాడే మోసిన వంటేరు ప్రతాప్ రెడ్డి



మన ప్రజాప్రతినిధి కొండపాక మండల్: దుద్దెడ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్, ప్రస్తుత వార్డ్ మెంబర్ గుండెల్లి ఆంజనేయులు శుక్రవారం ఉదయం మృతి చెందగా శనివారం అంత్యక్రియలు పూర్తి చేశారు. విషయం తెలుసుకున్న గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి స్వయంగా పాడే మోసి ఆంజనేయులుపై తన అభిమానాన్ని చాటుకున్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం శోకసముద్రంలో ఉన్న గుండెల్లి ఆంజనేయు లు కుటుంబ సభ్యులను ఓదారుస్తూ ధైర్యంగా ఉండాలని చెప్పి మనోధైర్యాన్ని కల్పించారు. ఎంతటి సమస్య ఎదురైన గుండె ధైర్యంతో ఉండాలని,ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారాలు కావు అన్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, మాజీ జెడ్పిటిసి అనంతల అశ్విని ప్రశాంత్, దుద్దెడ గ్రామ సర్పంచ్ శివకుమార్, సీనియర్ నాయకులు దోమల ఎల్లం, బొద్దుల కనకయ్య, మాజీ ఎంపిటిసి బాలాజీ గ్రామస్తులు తదితరులు ఉన్నారు

# పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందించిన వంగపల్లి విజయ్




మనప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. చేర్యాల పట్టణానికి చెందిన వంగపల్లి విజయ్ (వీరభద్ర బుక్ డిపో)తన పుట్టినరోజు సందర్భంగా జడ్పీహెచ్ఎస్ నాగపురి పాఠశాల విద్యార్థులకు సంఘ సేవకులు తన స్నేహితుడు అయిన అందే విజయ్ కుమార్ ద్వారా పండ్లు మిఠాయిలు మరియు నూతనంగా పాఠశాలలో చేరిన నలభై మంది విద్యార్థులకు ప్యాడ్స్ అందించి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు ఎలికట్టే ఐలయ్య,మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ఈ విధంగా ప్రోత్సహించడం అభినందనీయమని వారు సంతోషంగా ఆరోగ్యంగా ఉండాలని భగవంతుని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుఎస్. కృష్ణమూర్తి,టి. పద్మఏ. విజయ్ కుమార్,టి. మనోజ్,కె. మాధవి,కె. సర్వకుమార్,పి. రాజేశ్వరిఎస్. కనకలింగం,జి. శ్రీధర్,స్వామి,ఎండి. ఉమర్,పాల్గొన్నారు.


# చిన్న బోనాలలో గ్రామదేవతలకు జలాభిషేకం

## వర్షాలు కురవాలని రైతుల ప్రత్యేక పూజలు



మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల, జూన్ 27రాజన్న సిరిసిల్ల జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు చిన్న బోనాలు, భూపతినగర్, ముష్టిపల్లి గ్రామాలకు చెందిన రైతులు, కుల సంఘాల పెద్దలు శనివారం 10వ వార్డు కౌన్సిలర్ బొలగం వైష్ణవి నాగరాజు ఆధ్వర్యంలో గ్రామదేవతలకు ప్రత్యేక జలాభిషేకాలు నిర్వహించారు. రోహిణి కార్తె ముగిసి ఆరుద్ర కార్తె ప్రవేశించినప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు ఈ నేపథ్యంలో గ్రామ ఆనవాయితీ ప్రకారం.. పోశమ్మ, దుర్గమ్మ, ఎల్లమ్మ, మల్లన్న, పెద్దమ్మ తల్లి, హనుమాన్ వంటి ఆలయాల్లో గ్రామస్థులంతా కలిసి జలాభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా ప్రార్థించారు. ఈ సందర్భంగా 10వ వార్డు కౌన్సిలర్ బొలగం వైష్ణవి నాగరాజు మాట్లాడుతూ.. సకాలంలో వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడిపంటలతో పాటు పశు సంరక్షణ కూడా బాగుండాలని ఆకాంక్షించారు. రేపటి రోజున ఊరి జనం అంతా కలిసి వంటల కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. వార్డు ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆ దేవతలను కోరుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డుకు చెందిన కుల సంఘాల పెద్దలు, మహిళలు, యువకులు, రైతు ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లారీ ఢీకొని మహిళా మృతి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట, జూన్ 27: లారీ ఢీకొని మహిళ మృతి,చెందిన సంఘటన చేగుంట పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది, చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి వివరాలు ప్రకారం పట్టణానికి చెందిన కర్నే లక్ష్మి(35) నడుచుకుంటూ రోడ్డు దాటు తుండంగా, హైదరాబాద్ నుండి నిజాంబాద్ కి వెళ్తున్న లారీ వెనకా నుండి ఢీకొనడంతో ఆక్కడికి అక్కడే మృతి చెందింది, విషయం తెలుసుకున్న చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు, ప్రారంభించారు, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# పట్టుబడిన / సీజ్ చేసిన 687 కిలోల గంజాయి దహనం



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం మత్తు పదార్థాల నిర్మూలనలో భాగంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన, సీజ్ చేసిన సుమారు 3 కోట్ల 43 లక్షల విలువ చేసే 687.409 కిలోల ఎండు గంజాయిని కోర్టు ఆదేశాల మేరకు శాస్త్రీయ పద్ధతిలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పర్యవేక్షణలో టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ, సిసిఆర్బీ ఏసీపీ సాంబరాజు శనివారం తల్లాడ మండలం గోపాల్పేటలోని ఏడబ్ల్యూఎం కన్సల్టెన్సీ లిమిటెడ్లో దహనం చేశారు. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లకు సంబంధించిన 29 కేసుల్లో గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలు జరిపిన నేరస్థులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ల ఆధారంగా పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు నిబంధనలు అనుగుణంగా ఈ దహనం జరిగిందని టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ ఏసీపీ మాట్లాడుతూ.. జిల్లాలో గంజాయి సాగు చేసినా, అక్రమంగా రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేందుకు తనిఖీలు మరింత ముమ్మరం చేస్తామని స్పష్టం చేశారు. గంజాయి అక్రమ రవాణాకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాలను ప్రయోగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సి ఐ సర్వయ్య, ఇన్స్పెక్టర్ మోహన్ బాబు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 10 మంది వాహనదారులకు ఒక్కొక్కరికి 10 వేలు జరిమానా విధించిన న్యాయస్థానం

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఖమ్మంఖమ్మం నగరంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 10 మంది వాహనదారులకు స్పెషల్ మొబైల్ కోర్ట్ మేజిస్ట్రేట్ బి.నాగలక్ష్మి గారు ఒక్కొక్కరికి 10వేలు జరిమానా విధించారని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిపై మోటారు వాహనాల చట్టం ప్రకారం కేసు నమోదు చేసిన ట్రాఫిక్ పోలీసులు న్యాయస్థానంలో చార్జీషిట్ దఖాలు చేశారు.




## జీడిమెట్ల సర్కిల్ కార్యాలయంలో ఆల్ పార్టీ బి ఎల్ ఓ ల సమావేశం

మనప్రజాప్రతినిధి ఆర్ సీ:కుత్బుల్లాపూర్ జూన్ 27: సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్,045-కుత్బుల్లాపూర్ నియోజకవర్గం (ఏ ఈ ఆర్ ఓ ఎస్) పరిధి లోని జీడిమెట్ల సర్కల్ డిప్యూటీ కమిషనర్ అన్నీ పొలిటికల్ పార్టీ వాళ్లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) పై సమావేశం నిర్వహించడం జరిగినది బూత్ లెవెల్ ఏజెంట్ లు (ఎస్ ఐ ఆర్) లో పాల్గొనాలని కోరడం జరిదినది బూత్ లెవెల్ ఏజెంట్ సంక్షంలో ఎస్ ఐ ఆర్ కార్యక్రమం నిర్వహించడం జరుగునని బి ఎల్ ఏ ఎస్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమం లో చురుగా పాల్గొనాలని కోరడం జరిదినది. ఈ కార్యక్రమం డి శంకర్ సింగ్, ఏ ఈ ఆర్ ఓ & డిప్యూటీ కమిషనర్, జీడిమెట్ల సర్కల్, ఉదయ్ కుమార్, ఏ ఈ ఆర్ ఓ & అసిస్టెంట్,మున్సిపల్ కమిషనర్, బైరెడ్డి రాజేష్ , ఏ ఈ ఆర్ ఓ & తహసీల్దార్ కుత్బుల్లాపూర్ మండల్ఆర్. గిరిబాబు, ఎలెక్షన్ సూపరింటెండెంట్ మరియు అన్నీ రాజకీయ పార్టీస్ ప్రతినిధులు పాల్గొనడం జరిగినది.



# దేశం కోసం పోరాడిన రియల్ హీరో ప్రాణాలతో చెలగాటమా?

మాజీ IPS, బడుగు బలహీన వర్గాల గొంతుక R.S. ప్రవీణ్ కుమార్ గారి భద్రతను (X`Category) కాంగ్రెస్ ప్రభుత్వం రాత్రికి రాత్రే తొలగించింది. లా అండ్ ఆర్డర్ చూసే సీఎం రేవంత్ రెడ్డి గారికి ఇది తెలిసే జరుగుతోందా? ఎందుకీ కక్షసాధింపు?రాష్ట్రపతి శౌర్య పతకం పొందిన ఆఫీసర్ ఆయన. ఉమ్మడి రాష్ట్రంలో తీవ్రమైన సంక్షోభాలు వచ్చినప్పుడు, ప్రాణాలకు తెగించి ముందు వరుసలో నిలబడిన వ్యక్తి. ఆయన ప్రాణాలకు ఉన్న ముప్పును గుర్తించే కదా గత ప్రభుత్వాలు భద్రత కల్పించాయి? ఇప్పుడు ఆ ముప్పు సడెన్ గా ఎలా పోయింది? 2021లో ఆయన తన పదవికి రాజీనామా చేసి ప్రతిపక్ష పార్టీలో చేరినప్పుడు కూడా.. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఆయన సెక్యూరిటీని తగ్గించలేదు. కానీ నేడు వ్యవస్థల వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకే కక్షకట్టి భద్రతను ఉపసంహరించుకున్నారా?ఒక దళిత బిడ్డ, నిజాయితీ గల ఆఫీసర్ పై ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి చేటు. ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్ ఎవరి ఒత్తిడితో ఈ నిర్ణయం తీసుకుంది?ప్రజా గొంతుకను అణచివేయలేరు అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు



మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల: ప్రాణాలతో చెలగాటమా?దేశం కోసం పోరాడిన రియల్ హీరో మాజీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నందిపాటి గురవయ్య. మాజీ IPS,బడుగు బలహీన వర్గాల గొంతుక =.వా. ప్రవీణ్ కుమార్ గారి భద్రతను (శ-ఋవస్త్రశీతీఎ) కాంగ్రెస్ ప్రభుత్వం రాత్రికి రాత్రే తొలగించింది. లా అండ్ ఆర్డర్ చూసే సీఎం రేవంత్ రెడ్డి గారికి ఇది తెలిసే జరుగుతోందా? ఎందుకీ కక్షసాధింపు?రాష్ట్రపతి శౌర్య పతకం పొందిన ఆఫీసర్ ఆయన. ఉమ్మడి రాష్ట్రంలో తీవ్రమైన సంక్షోభాలు వచ్చినప్పుడు, ప్రాణాలకు తెగించి ముందు వరుసలో నిలబడిన వ్యక్తి. ఆయన ప్రాణాలకు ఉన్న ముప్పును గుర్తించే కదా గత ప్రభుత్వాలు భద్రత కల్పించాయి? ఇప్పుడు ఆ ముప్పు సడెన్ గా ఎలా పోయింది? 2021లో ఆయన తన పదవికి రాజీనామా చేసి ప్రతిపక్ష పార్టీలో చేరినప్పుడు కూడా.. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఆయన సెక్యూరిటీని తగ్గించలేదు. కానీ నేడు వ్యవస్థల వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకే కక్షకట్టి భద్రతను ఉపసంహరించుకున్నారా? ఒక దళిత బిడ్డ, నిజాయితీ గల ఆఫీసర్ పై ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి చేటు. ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్ ఎవరి ఒత్తిడితో ఈ నిర్ణయం తీసుకుంది?ప్రజా గొంతుకను అణచివేయలేరు అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు





## ఓటు ను కాపాడుకోని బీజేపీ కి బుద్ధి చెప్పుదాం




మనప్రజాప్రతినిధి ఆర్ సీ:కుత్బుల్లాపూర్ జూన్ 27:ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ ఐ ఆర్) పేరుతో ప్రజల ఓట్లను తొలగించి వారికి అనుకూలమైన వాళ్ళను కాపాడడానికి తీసుకువచ్చిందే సర్ అని కావున ప్రజలందరూ తమ ఓట్లను కోల్పోకుండా సర్ కార్యక్రమంలో పాల్గొని కాపాడుకొని రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కూ ని ఉన్నటువంటి బిజెపిని రానున్న ఎన్నికల్లో ఓడ కొట్టడానికి సిద్ధం కావాలని సర్ లో అందరూ పాల్గొనాలని నినాదంతో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో గోడ పత్రికను నేడు షాపూర్ నగర్ లో ఆవిష్కరించడం జరిగింది.అక్రమ చొరబాటు దారు లు ఇతర దేశస్తులు మరణించిన వారి ఓట్లను తొలగిస్తున్నామని ప్రచారంతో తీసుకువచ్చిన సర్ అసలు ఉద్దేశం బిజెపికి వ్యతిరేకులు అయినటువంటి ముస్లిం, క్రైస్తవ, దళిత, బహుజనుల ఓట్లు తొలగించడమే ప్రధాన ఉద్దేశం అని అన్నారు. రాజ్యాంగంలో ఓటు పౌరుని హక్కు అని చెప్తే, ఓటరుగా చేర్చుకోవాల్సింది పోయి గతంలో ఓటర్ అయిన వారినీ కూడా అనుమానాస్పదం గా ఉంచడం, పేర్లలో చిన్న చిన్న తప్పులు ఉన్నప్పటికీ పక్కన పెట్టడం లాంటివి అనేకం జరుగుతున్నాయని దీనివల్ల నష్టపోయేది ఎక్కువగా పనిచేసి బతికే కార్మికులేనని అన్నారు. సర్ పేరుతో బూత్ లెవెల్ ఆఫీసర్లు ఇంటింటికి వచ్చి ఫారం లు ఎప్పుడు ఇస్తారో తెలియక వారు పనులు మానుకోవాల్సిన పరిస్థితి ఏర్పడ్డదని,దీనివల్ల ప్రజలకు ఆర్థిక భారమే కానీ ఎలాంటి ఉపయోగం లేదని, ఒకవేళ వారు ఫారంలో నింప లేక పోతే వారి ఓటు హక్కును తొలగించడం రానున్న రోజుల్లో ఓటు లేదనే కారణంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా అందని పరిస్థితి ఏర్పడుతుందని ఇదే బిజెపి యొక్క అసలు ఎజెండా అని అన్నారు. ధనవంతులు ఫారంలు సరిగ్గా నింపి ఓటు పొందితే కార్మికులు సరిగ్గా నింపలేరు కాబట్టి కార్మికులకు ఓట్లు తొలగించి ధనవంతులకు ఓట్లుంచి మళ్లీ పూర్వం రోజుల్లో ఉన్నవాడికే ఓటు,లేని వాడికి లేనట్టు తీసుకురావడమే బిజెపి,ఆర్ఎస్ఎస్ యొక్క ప్రధాన లక్ష్యమని, ఇది తెలుసుకొని ప్రజలంతా ఓటును కాపాడుకోని రానున్న ఎన్నికల్లో అదే ఓటుతో బిజెపికి బుద్ధి చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, మండల కార్యదర్శి కే స్వామి, ఏఐటిసి కార్యదర్శి బి శ్రీనివాస్ అధ్యక్షుడు హరినాథ్ రావు ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, యువజన సంఘం నాయకులు వంశీ, కీర్తి, పార్టీ నాయకులు సుంకిరెడ్డి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ను ప్రారంభించిన కాంగ్రెస్ శ్రేణులు

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ చంద్రపురి కాలనీ డివిజన్ శాంతి నగర్ లో వారాంతపు సంత శనివారం మార్కెట్ ను మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ తో కలిసి జిల్లా అధికార ప్రతినిధి, జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్



మాట్లాడుతూ... ప్రజలకు కూరగాయల మార్కెట్ అందుబాటులో ఉండాలని అన్నారు. వ్యాపారులు స్వచ్ఛమైన కూరగాయలు ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు చిట్టిబాబు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్లా వినయ్ కుమార్, సీనియర్ నాయకులు భాగ్య, సుగుణ, సాయి కృష్ణ, గజ్వేల్ శంకర్, సరిత తో పాటు స్థానిక ప్రజలు, కూరగాయల వ్యాపారులతో పాటు తదితరులు పాల్గొన్నారు.